| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| | | | | Tandur Rly station lodged complainant stating that the Telangana political Joint Action Committee, TRS, BJP and some other political parties have given call for Rail Roko from 15.10.11 to 17.10.11 and their leaders 1.K.Chandra shekar Rao and some other political leaders instigated and provoked the leaders, General public, employees business man, students and other to come on the Rly track and to stop the trains on the call i.e., on 16.10.11 at 10:30 hours they all came on the Rly track by forming un lawful assembly on the Rly track stopped the up BCN goods train from 11:05 hours to 11:15 hours near the outskirts of Khanjapur village K.Tarakarama Rao was shown as A-3 | | |
| | | | 4)FIR NO;91/2011 Police Station: Govt. Railway Police, Vikarabad (No Chargesheet filed/Not charged) | U/s.147,341, 447,188,109 R/w Sec.149 of IPC and Sec.147 of IR Act On 15.10.11 at 12:30hrs the complainant Sri G.T.Arsu, Dy.SS Tandur Rly Station lodged complaint stating that the Telangana political Joint action committee TRS and some other political parties and JAC have given call for Rail roko and their leaders and provoked the general public, employees, businessman, students and others to come on the RLY track and stop the trains on the call, instigation and provocation of the above leaders and accordingly forming Unlawful assembly on the RLY track | | |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | stopped the BCN goods train from 10:55 hours to 11:15 hours near the out skirts of Khajapur village K.Tarakarama Rao was shown as A-3 | | | |
| | 5)FIR No: 81/ 2011 Police Station: CCS Hyderabad (No Charge sheet filed/ Not charged) | U/s.147,148, 382,149 IPC On 10.03.2011 at 19.50hrs received a written complaint from Sri N.Prasad yadav S/o N.Muthyalu Yadav age 26 years Occ: Journalist in 2-24 Channel in which he stated that while he was taking the visual of police vehicles which were burnt by Telangana agitators anticipated in the Million March Programme at tank bund, on seeing him the 2 agitators snatched his camera (Panasonic 3CCD, worth about Rs. 30,000) and thrown in Hussain sagar lake water. K.Tarakarama Rao shown as A-3 | | | |
| | 6)FIR No:80/ 2011 Police Station: CCS Hyderabad (No Charge sheet filed/ Not charged) | U/s.147,148, 382,149 of IPC On 10.03.2011 at 19.40hrs received a written complaint from Sri D.Surya Prakash S/o Denial, aged 26 years Occ: Videographer in ETV-2, in which he stated that while he was taking the visual of Police vehicles Which were burnt by Telangana agitators participate in the Million March Programme at Tank Bund, on seeing him the agitators snatched his camera (Panasonic 3CCD) worth Rupees about 30,000/- and thrown in Hussain Sagar Lake water, K.Tarakarama | | | |



# అవయవదానంలో అతివల ఔదార్యం

- దాతల్లో 80 శాతం మహిళలే
- గ్రహీతల్లో 80 శాతం పురుషులు



న్యూఢిల్లీ, నవంబర్ 15: అవయవదానంలో మహిళలు తమ కుటుంబ సభ్యుల పట్ల అంతులేని ఔదార్యం చూపుతున్నారు. భర్త, తల్లిదండ్రులు, తమ పిల్లలకు అవయవదానం చేయటానికి వెనుకాడటం లేదు. అయితే ఇదే విధమైన స్పందన మహిళల విషయంలో కుటుంబంలోని ఇతర సభ్యుల నుంచి ఉండటం లేదని, మనదేశంలో అవయవదానంలో లింగ అసమానతలు తీవ్రస్థాయిలో ఉన్నాయని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. 'నేషనల్ ఆర్గాన్, టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్' (ఎన్‌వోటీటీవో) గణాంకాల్ని ఉటంకిస్తూ, అవయవదానం చేస్తున్న వారిలో 80శాతం మంది మహిళలుంటే, గ్రహీతల్లో 80శాతం పురుషులున్నారని పేర్కొన్నది. మనదేశంలో 1995 నుంచి 2021 వరకు మొత్తం 36,640 అవయవ మార్పిడి ఆపరేషన్లు జరగ్గా, ఇందులో 29,000 మంది గ్రహీతలు పురుషులు కాగా, మహిళలు 6,945 మంది మాత్రమే ఉన్నారు. సగటున 5 శస్త్ర చికిత్సల్లో ఒక్కదాంట్లో మాత్రమే మహిళ గ్రహీతగా ఉన్నారని నిపుణులు తెలిపారు. మహిళలపై సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక ప్రభావం, శస్త్ర చికిత్సలంటే వారిలో నెలకొన్న భయం.. లింగ అసమానతలకు దారితీసిందని నిపుణులు అభిప్రాయపడ్డారు.

## స్వాతంత్ర్యయోధుడు శంకరయ్య కన్నుమూత

చెన్నై, నవంబర్ 15: ప్రముఖ కమ్యూనిస్టు ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు ఎన్ శంకరయ్య బుధవారం కన్నుమూశారు. 101 ఏండ్ల ఈ సీపీఐ(ఎం) నేత ఒక ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఓ కుమార్తె ఉన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న శంకరయ్య పలు మార్లు జైలుకు కూడా వెళ్లారు. ప్రధానంగా ఆలయ ప్రవేశ ఉద్యమం, హిందీ వ్యతిరేక ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. శంకరయ్య మృతికి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ప్రజలకు చేసిన సేవలు, త్యాగాలు చరిత్ర పుటల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు. ప్రభుత్వ లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు ప్రకటించారు.



## కేదార్‌నాథ్ ఆలయ తలుపులు మూత

రుద్రప్రయాగ్, నవంబర్ 15: శీతాకాలాన్ని పురస్కరించుకుని కేదార్‌నాథ్ ఆలయ మహాద్వారాన్ని భయ్యా దూజ్ సందర్భంగా బుధవారం మూసివేశారు. శీతాకాలమంతా ఈ ఆలయం మంచుతో కప్పబడి ఉంటుంది. కాగా, తెల్లవారుజామునే చలిలో వేలాది మంది భక్తులు ఆలయానికి చేరుకోగా, పూజారులు శివునికి పూజలు, ఇతర సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఉదయం 8.30 గంటలకు మహాద్వారాలను మూసివేశారు. శీతాకాలమంతా ఈ ఆలయాన్ని మూసివేసి ఉంచుతామని బద్రినాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ చైర్మన్ అజేంద్ర అజయ్ తెలిపారు. ఆలయ ద్వారాలు మూసివేసిన తర్వాత కేదార్‌నాథుని పంచముఖి డోలిని పూజారులు భుజంపై మోసుకుంటూ ఊరేగింపుగా తీసుకెళ్లి ఉఖీమఠ్‌లోని ఓంకారేశ్వర ఆలయంలో భద్రపరిచారు. ఈ శీతాకాలమంతా స్వామివారికి అక్కడే పూజలు నిర్వహిస్తారు. కాగా, ఈ సీజన్‌లో కేదార్‌నాథుడిని 19.5 లక్షల మంది భక్తులు దర్శించుకున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు.

## చంద్రబాబుకు గుండె జబ్బు ఉంది

- కోర్టుకు తెలిపిన లాయర్లు

హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మధ్యంతర బెయిల్‌పై ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు గుండె జబ్బుతో బాధపడుతున్నారని ఆయన తరఫు న్యాయవాదులు కోర్టుకు నివేదిక సమర్పించారు. చంద్రబాబు కంటి ఆపరేషన్, ఆరోగ్య పరిస్థితి వివరాలను కోర్టుకు అందించారు. వైద్యుల సూచనల మేరకు నివేదికను మెమో ద్వారా కోర్టుకు అందించారు.

## 84 లక్షలు పలికిన టైటానిక్ డిన్నర్ రశీదు

న్యూఢిల్లీ: ఐర్లాండ్ నుంచి న్యూయార్క్ వెళ్తుండగా 1912లో మునిగిపోయిన టైటానిక్ నౌకలో ఫస్ట్ క్లాస్ ప్యాసింజర్స్ రాత్రి భోజనం కోసం తయారు చేసిన మెనూను వేలం వేశారు. ఇంగ్లండ్‌లో జరిగిన వేలంలో శనివారం సాయంత్రం ఇది రూ.84.5 లక్షలు పలికింది. అట్లాంటిక్ ప్రయాణంలో ఈ నౌక 1912 ఏప్రిల్ 14న మునిగిపోయింది. ఏప్రిల్ 11నాటి రాత్రి ఫస్ట్ క్లాస్ ప్యాసింజర్లకు అప్రికాట్స్, ఫ్రెంచ్ ఐస్ క్రీమ్, ఆయిస్టర్స్, సాల్మన్, బీఫ్, స్క్వాబ్, బాతు, కోడి మాంసం, బంగాళాదుంపలు, అన్నం ఇచ్చినట్లు దీనిని బట్టి తెలుస్తున్నది. తెలుపు రంగు నక్షత్రం ఉన్న ఎరుపు రంగు జెండా ఈ మెనూపై ముద్రించి ఉన్నది.

### విడాకులివ్వకుండా మరొకరితో కాపురం

# సహజీవనం కాదు

- వారు వ్యభిచార జీవితాన్ని గడుపుతున్నట్టే
- పంజాబ్, హర్యానా హైకోర్టు తీర్పు

చండీగఢ్, నవంబర్ 15: జీవిత భాగస్వామికి విడాకులివ్వకుండా మరో మహిళతో గడపడాన్ని సహజీవనంగా పేర్కొనలేమని, అలా చేస్తే అది కామపూరిత, వ్యభిచార జీవితాన్ని గడుపుతున్నట్టేనని పంజాబ్, హర్యానా హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తన భార్య, ఆమె బంధువుల నుంచి తమ జంటకు రక్షణ కల్పించాలని కోరుతూ పెళ్లయిన ఒక వ్యక్తి, పెండ్లి కాని అతని ప్రియురాలు దాఖలు చేసిన పిటిషన్‌ను సింగిల్ బెంచ్ జడ్జి కుల్‌దీప్ తివారీ కొట్టివేశారు. పెండ్లయి ఇద్దరు పిల్లలున్న ఒక వ్యక్తి భార్యతో విడిగా ఉంటూ మరో మహిళతో కాపురం చేస్తున్నాడు. అయితే తన భార్య, ఆమె కుటుంబ సభ్యుల నుంచి తమకు ప్రాణహాని ఉందని, తమకు రక్షణ కల్పించాలని వారిద్దరూ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. భార్య తరఫు వారు బెదిరించారనడానికి ఎలాంటి ఆధారాలు చూపలేదని, పైగా భార్యతో విడాకులు తీసుకోకుండా మరో మహిళతో గడపడాన్ని సహజీవనంగా గానీ, బాంధవ్యంగా గానీ పేర్కొనలేమని, వ్యభిచార నేరం నుంచి తప్పించుకోవడానికే పిటిషనర్లిద్దరూ ఈ కేసు పెట్టినట్టు ఉందని జడ్జి తన తీర్పులో పేర్కొన్నారు.

# ఇద్దరు ముష్కరుల హతం

శ్రీనగర్, నవంబర్ 15: జమ్ముకశ్మీర్‌లో జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉరి సెక్టార్‌లో బుధవారం నియంత్రణ రేఖ వెంబడి మనదేశంలో చొరబాటుకు లిటెంట్లు ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన భద్రతా దళాలు వారిని అడ్డుకోగా కాల్పులు జరిపారు. భద్రతా దళాలు కూడా వారిపై ఎదురుకాల్పులు జరపడంతో ఇద్దరు ఉగ్రవాదులు మరణించారు. ఇంకా గాలింపు కొనసాగుతున్నట్టు ఒక ఉన్నతాధికారి తెలిపారు. ఇటీవల కాలంలో నియంత్రణ రేఖ వెంబడి దేశంలోకి చొరబాటుకు మిలిటెంట్లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని, వారిని తాము సమర్థంగా అడ్డుకుంటున్నట్టు ఆయన చెప్పారు.